www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

బుధవారం | 26-3-2025 | సంపుటి: 14 | సంచిక: 328 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






## మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

### వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం



## అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

::: అడ్డుకున్న పోలీసులు



# తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

### మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు

### పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

హైదరాబాద్,మార్చి25 : ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే

(మిగతా 2వ పేజీలో)



## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

::: తప్పుడు లెక్కలపై నిలదీత



## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

# భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద గేట్లకు తాళాలా?



### దాన్ని టూరిజం సర్క్యూట్‌లో చేర్చలేదెందుకు?

### బీఆర్ఎస్ హయాంలో సాంస్కృతిక పునరుజ్జీవం

### తెలంగాణ భాష, యాసకు ప్రాణప్రతిష్ఠ చేసినం

### ఉద్యమ బిడ్డలు, కవులను చట్టసభలకు పంపినం

### ఫార్ములా ఈ-రేస్ రద్దుతోనే టెస్లా వెనక్కి వెళ్లింది

హైదరాబాద్, మార్చి 25 : 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు తాళాలు వేశారని? అంబేద్కర్‌ను ఎందుకు బందీగా ఉంచుతున్నారని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఆ విగ్రహాన్ని టూరిజం సర్క్యూట్‌లో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. 'ఏప్రిల్ 14న వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి అంబేద్కరిస్టులు వస్తున్నరు. అప్పుడైనా తెరుస్తారా? ఆ తాళాలు తీస్తరా? ఎందుకు అంబేద్కర్‌ను సంకెళ్లలో పెడుతున్నారో మంత్రి జూపల్లి కృష్ణారావు సూటిగా సమాధానం చెప్పాలి' అంటూ ధ్వజమెత్తారు. మంగళవారం అసెంబ్లీలో పర్యాటక రంగంపై జరిగిన చర్చలో మంత్రి జూపల్లి వ్యాఖ్యలకు కేటీఆర్ దీటుగా సమాధానమిచ్చారు. తెలంగాణ భాషకు, యాసకు ప్రాణప్రతిష్ట చేసింది కేసీఆర్ అని, 550 మంది కళాకారులతో సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి, వారిని

(మిగతా 2వ పేజీలో)

## ఘటకేశ్వర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

::: 50లక్షలు మంజూరు చేసిన భట్టి



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

### సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక..

### ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత

### ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి





## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం

::: విచారణ ఎప్రిల్ 2కు వాయిదా

న్యూఢిల్లీ,మార్చి25 : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన

(మిగతా 2వ పేజీలో)



# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు



న్యూఢిల్లీ,మార్చి25 : కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ– తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు– సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ– ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు– కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్
## గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం

ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళ వారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ–చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ–సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷–లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ–సులు ఎటు–వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు–బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు– పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు–ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు
## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం

హైదరాబాద్,మార్చి25 : తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2–3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

**ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..**

మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా–10, పార్వతీపురంమన్యం జిల్లా–12, అల్లూరి సీతారామరాజు జిల్లా–6, కాకినాడ–5, తూర్పుగోదావరి–6, ఏలూరు–2, ఎన్టీఆర్ జిల్లా 3 మం డలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9%C, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7°%C, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6%C, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

## ఘటకేశ్వర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు
## 50లక్షలు మంజూరు చేసిన భట్టి

హైదరాబాద్,మార్చి25 : మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ– సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద గేట్లకు తాళాలా?



ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వం నుంచి వేతనాలు అందించారని గుర్తుచేశారు.

**వారసత్వ సంపదను కాపాడినం**

వారసత్వ సంపదను బీఆర్ఎస్ హయాంలోనే పరిరక్షించామని కేటీఆర్ వివరించారు. 'రామప్ప ఆలయానికి మన రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా యునెస్కో గుర్తింపును తెచ్చింది బీఆర్ఎస్ హయాంలోనే.. అందుకు కేసీఆర్ విశేష కృషి చేసిండ్రు' అని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో కులీ కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో తమ ప్రభుత్వం పునర్నిర్మించిందని చెప్పారు. 'యాదాద్రి టెంపుల్‌ను అంత అందంగా, అద్భుతంగా కట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. టెంపుల్ టూరిజాన్ని ముందుకు తీసుకెళ్లాలి.. కానీ మేము ఏమీ చేయలేదని ఎలా అంటున్నారు?' అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు సంబంధించి మొజంజాహీ మార్కెట్‌ను అద్భుతంగా తీర్చిదిద్దామని, ముర్గిచౌక్, మీర్ అలం ట్యాంక్ వంటి ఓల్డ్‌సిటీలో ఎన్నో వారసత్వ సంపదలను రిస్టోర్ చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే రిలీజియస్, స్పిరిచువల్, ఈకో, మెడికల్, అడ్వెంచర్ టూరిజాలను అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. 'రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ దగ్గర టూరిజం అభివృద్ధి అవుతున్నదంటే కారణం.. వాటిని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించడం వల్లనే కదా? వాటి టూరిజానికి డబ్బులు కేటాయించింది బీఆర్ఎస్ కాదా? అనేది మంత్రి చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

**పప్పు ఉడికినంక ఉప్పేసుడు కాదు**

సాంస్కృతిక టూరిజంలో భాగంగా రాష్ట్రపతితో సహా దేశంలోని వివిధ ప్రముఖులను ఆహ్వానించి ప్రపంచ తెలుగు మహాసభలను బీఆర్ఎస్ హయాంలోనే ఘనంగా నిర్వహించామని కేటీఆర్ గుర్తుచేశారు. 2017లో గ్లోబల్ అంత్రప్రెన్యూర్ సమ్మిట్‌కు ప్రధాని మోదీ, ఇవాంక ట్రంప్‌ను తీసుకొచ్చి వైభవంగా నిర్వహించామని చెప్పారు. నాగార్జునసాగర్‌లో బుద్ధవనాన్ని నాటి నేతలు జానారెడ్డి ప్రారంభిస్తే.. దాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేశామని గుర్తుచేశారు. అక్కడ 200 ఎకరాలను స్పిరిచువల్ టూరిజంలో భాగంగా అభివృద్ధి చేసి కాంగ్రెస్ చేతిలో పెట్టామని చెప్పారు. ఇక కొల్లాపూర్‌లో కూడా సోమశిలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామని, రిసార్ట్‌లు, కాటేజ్‌లు కట్టి పూర్తి చేశామని తెలిపారు. 'వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రాన్ని 95 శాతం మేము పూర్తి చేసినం.. పప్పు ఉడికిన తర్వాత ఉప్పు వేసినట్టు మీరు చేసిండ్రు' అంటూ కేటీఆర్ చురకలంటించారు.

**అమరుల స్తూపాన్ని పట్టించుకోండి**

అమరవీరుల స్తూపాన్ని పట్టించుకోవాలని, అక్కడ కూడా టూరిజం అభివృద్ధి చెందుతుందని కేటీఆర్ సూచించారు. తెలంగాణ కవులు, కళాకారులు గోరటి వెంకన్న, రసమయి బాలకిషన్, దేశపతి శ్రీనివాస్‌ను చట్టసభల్లోకి తెచ్చింది బీఆర్ఎస్, కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. '33 ఏండ్లకు ఓఆర్ఆర్‌ను టీవోటీ పద్ధతిలో ఇస్తే.. ఘోరం, స్కాం అన్నరు. మీ టూరిజం పాలసీలో ప్రభుత్వ భూములను 99 ఏండ్లు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇస్తామని చెప్పిండ్రు. 33 ఏండ్లకు లీజుకిస్తే అదిపెద్ద స్కాం అయితది.. మరి 99 ఏండ్లకు అంటే జీవితకాలం ఇస్తే ఇదెట్ల న్యాయమైతది?' అంటూ నిప్పులు చెరిగారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్
## తప్పుడు లెక్కలపై నిలదీత

హైదరాబాద్,మార్చి25 : కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం–అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

మహబూబ్‌నగర్, మార్చి25 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు
## వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం

హైదరాబాద్,మార్చి25 : బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్ధం అని, హరీష్ రావు, కేటీ–ఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.

**అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు.. అడ్డుకున్న పోలీసులు**

హైదరాబాద్,మార్చి25 : తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

# సంపాదకీయం

## అభివృద్దే దక్షిణాదికి శాపమైందనుకోవాలా?

ఏ దేశానికైనా రాష్ట్రాల సాధికారత చాలా ముఖ్యం. కేంద్రం కింద నలిగిపోకుండా, రాష్ట్రాల మధ్య సమానతను తెచ్చే వ్యవస్థనే సమాఖ్య అంటాము. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తగినంత అధికారాలు, నిధులు సమకూర్చాల్సిన ... ఏ దేశానికైనా రాష్ట్రాల సాధికారత చాలా ముఖ్యం. కేంద్రం కింద నలిగిపోకుండా, రాష్ట్రాల మధ్య సమానతను తెచ్చే వ్యవస్థనే సమాఖ్య అంటాము. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తగినంత అధికారాలు, నిధులు సమకూర్చాల్సిన బాధ్యతను కలిగి ఉంటుంది. భారతదేశం కేంద్రీకృత సమాఖ్య రూపంతో పుట్టింది. దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడడానికి రాష్ట్రాలన్నిటికీ కేంద్రం చేసిన చట్టాలకు లోబడి పనిచేయాల్సిన అవసరం కల్పించారు. కాలక్రమేణా 1980ల తర్వాత జాతీయ పార్టీల మీద అసంతృప్తితో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. అవి వేగవంతమైన అభివృద్ధి కోసం తమదైన నమూనాలు తెచ్చాయి. దరిమిలా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో అభివృద్ధి వేగవంతమైంది. అభివృద్ధి పెరిగిన కొద్దీ ప్రభుత్వాల మీద ఇంకా బాధ్యత పెరుగుతుందని జర్మన్ ఆర్థికవేత్త అడాల్ఫ్ వాగ్నర్ చెప్పినట్టు, ప్రభుత్వాల బడ్జెట్లు కూడా పెరిగాయి. ఈ పరిస్థితిలో రాష్ట్రాలకు నిధుల కొరత సమస్యగా మారింది. ప్రధానంగా, సమాఖ్య నిబంధనల ప్రకారం, దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన పన్ను ఆదాయం దేశంలో ఉన్న వెనుకబడిన రాష్ట్రాలకు తరలిపోవడం వివాదాలకు కారణం అయింది.

డిలిమిటేషన్ ప్రమాదం కూడా ముందుకు రావడంతో సమాఖ్య వివాదాలు ఇప్పుడు ప్రముఖంగా ముందుకొచ్చాయి. మొదటి యాభై ఏళ్ళు దేశంలోని మొత్తం రాబడిలో కేంద్రానికి 70శాతం, అన్ని రాష్ట్రాలకూ కలిపి కేవలం 30 శాతం నిధులు వెళ్ళే లాగా మొదటి 10 ఆర్థిక సంఘాలు నిర్ణయించాయి. అయితే, రాష్ట్రాలకు వినోదం, ఎక్సయిజ్, ప్రాపర్టీ, రిజిస్ట్రేషన్ పన్నులు లాంటి కొన్ని సొంత పన్నులు విధించుకునే అధికారం ఉండేది. ఇవి కాక కేంద్రానికి వెళ్లిన 70శాతం ఆదాయంలో, ఆర్థిక సంఘం నిర్ణయంతో కొన్ని నిధులూ, కేంద్రం తన ప్లానింగ్ కమిషన్ సూచనల ఆధారంగా కొన్ని నిధులు వెనక్కి వచ్చేవి. 1990ల్లో రాష్ట్రాలు ఈ 30 శాతం చాలట్లేదని పోట్లాడాయి. 25 ఏళ్ళ పోరాటం తర్వాత 14వ ఆర్థిక సంఘం దీన్ని 40 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇదిగో చేస్తున్నామని చెప్పింది. తీరా చూస్తే, ఆదాయ పన్నుల మీద, పెట్రోలు మీద 10శాతం సెస్సు, సర్‌చార్జి వాసులు చేసి, దాని వాటా మళ్ళీ 70 శాతానికి తెచ్చుకుంది. జీఎస్టీ విధానం వల్ల రాష్ట్రాలు సొంతంగా పన్నులు నిర్ణయించుకునే అధికారాన్ని కోల్పోయాయి.కేంద్రం ఉచ్చులో బిగుసుకున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. దీని మీద 15వ సంఘం చేసిన సిఫార్సులు దక్షిణాది రాష్ట్రాలకు శరాఘాతం అయ్యాయి. ఈ సిఫార్సులు రాష్ట్రాల మధ్య నిధులను పంచే ప్రాతిపదికను మార్చాయి. జనాభా, విస్తీర్ణం, వెనుకబాటుతనం, పన్నుల రాబడి పెంచినందుకు ఇన్సెంటివ్, అటవీ భూమి శాతం దామాషాగా రాబడిని రాష్ట్రాలకు పంచుతారు. ఇందులో జనాభా లెక్కకు ప్రాతిపదికగా ఇదివరలో 1991 జనాభా లెక్కలు ఉండగా, దాన్ని 2021 జనాభా లెక్కలకి మార్చారు. దీనితో జనాభాని కంట్రోల్ చేసుకున్న దక్షిణాది రాష్ట్రాలకు భారీ కోత, జనాభా నియంత్రణని గాలికొదిలేసిన రాజస్థాన్, యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ లకు విపరీతంగా నిధుల కేటాయింపు పెరిగింది. ఆయా రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉండడం వల్ల ఆశ్రిత రాష్ట్రాలకు లాభం చేకూరేలా ఇది చేస్తున్నారని దక్షిణాది రాష్ట్రాల ఆరోపణ. 24 ఉత్తరాది రాష్ట్రాలన్నీ కలిపి 64 శాతం పన్నుల రాబడిని జెనరేట్ చేస్తే, కేవలం 5 దక్షిణాది రాష్ట్రాలు 36 శాతం పన్నులను సేకరిస్తున్నాయి. కానీ కేవలం 18.6 శాతాన్ని మాత్రమే దక్షిణాది రాష్ట్రాలకు తిరిగి ఇస్తున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు తాము ఇచ్చేదానికి సుమారుగా రెట్టింపు మొత్తాన్ని వెనక్కు పొందుతున్నాయి.ఇక్కడ పలు ప్రశ్నలు వస్తాయి: బలహీనమైన రాష్ట్రాలకు సహాయం చెయ్యడం బాగానే ఉన్నా, వాళ్ళు ఎన్నటికీ ఇదే బలహీనతను ప్రదర్శిస్తారా? ఈ సహాయం వల్ల వారిలో అలసత్వం పెరిగి అభివృద్ధి మీద దృష్టి పెట్టకుండా ఉంటున్నారా? ఈ సహాయానికి ఒక కాలపరిమితి అంటూ లేకపోతే, దక్షిణాది రాష్ట్రాల వాటా మీద ఆధారపడి బతకడం మనకు ఒక అలవాటు ఐపోదా? దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి ద్వారా పెంచుకున్న పన్నుల రాబడిని ఉత్తరాది రాష్ట్రాలు తన్నుకుపోతే, ఇక్కడి ఆర్థిక ప్రగతి కుంటుపడదా? సమాఖ్య స్ఫూర్తి కోసం దక్షిణాది రాష్ట్రాలు ఎంత కాలమని ఎంత వరకూ త్యాగం చేయాలి? ఇదిగాక, గ్రాంట్ల కేటాయింపులో కూడా అన్యాయం జరుగుతోందని దక్షిణాది రాష్ట్రాల ఆరోపణ. ఇందులో వాస్తవం లేకపోలేదు. ఉదాహరణకు, ఆయుష్మాన్ భారత్ అనే కేంద్రం నిశ్చయించిన ఆరోగ్య బీమా పథకం కంటే ముందే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న బీమా పథకాలు ఎక్కువ కవరేజ్ కలిగి ఉన్నవి. కానీ, మా పాలసీ తీసుకుంటేనే ఈ గ్రాంటు ఇస్తామని కేంద్రం షరతుపెట్టింది. అది చెయ్యని పక్షాన తెలంగాణకి రూ.2 వేల కోట్లు తిరస్కరించారు. అలాగే జాతీయ విద్యా విధానం అమలు చెయ్యని కారణంగా తమిళనాడుకి సర్వశిక్ష అభియాన్ స్కీము కింద రూ.2.6 వేల కోట్లు నిరాకరించారు. షరతులతో కూడిన గ్రాంట్లు ఇవ్వడం, తిరస్కరించడం ద్వారా కేంద్రం సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించకుండా పెద్దన్నలా అధికారాన్ని రుద్దుతున్నది.

అసలు ఈ సెంట్రల్ గ్రాంటులంటూ ఎందుకు, ఈ డబ్బంతా నేరుగా ఇచ్చేయమని రాష్ట్రాలు అడుగుతున్నాయి. ఆ విధంగా రాష్ట్రాల వాటా 50 శాతానికి పైగా పెంచవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వం అధిక రాబడిని చేతిలో పెట్టుకుని రాష్ట్రాల మీద పెత్తనం చెలాయిస్తోంది. సరే, ఇక పెరిగే ఖర్చులకు, రాబడి ఎపుడూ వెనుకబడే ఉండడం భారతదేశంలో రాజ్యానికి తప్పని పరిస్థితి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్రవ్య లోటుని, అప్పులని నియంత్రిచే %ఖీ=దీవీ% చట్టాన్ని 2003లో తెచ్చారు. ఇందులో కేంద్రం తన సాలీనా ద్రవ్య లోటు 3 శాతంగా, రాష్ట్రాల లోటు 3 శాతంగా, బ్యాంకుల నుంచి తెచ్చుకునే అప్పు మీద పరిమితులను విధించారు. రాష్ట్రాలు రెవెన్యూ లోటును (అంటే, సొంత ఖర్చులకు సొంత ఆదాయానికి మధ్య లోటును) జీరోగా మెయింటైన్ చెయ్యాలని, మిగతా 3శాతం తన రాష్ట్ర ఆదాయంలో 3శాతం మించకుండా రిజర్వు బ్యాంకు అప్పు ఇచ్చే పద్ధతిని మొదలుపెట్టారు. రాష్ట్రాలు, ఈ పరిమితులని పాటించాయి కానీ కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా ఉల్లంఘించింది. తను ఉల్లంఘిస్తూనే రాష్ట్రాలను మాత్రం కట్టడి చేస్తోంది. కేరళ, పంజాబ్, యూపీ, తమిళనాడు, బిహార్ లాంటి రాష్ట్రాలు రెవెన్యూ అప్పులు చేయకుండా ఉండలేకపోయాయి.

-ఎడిటర్

## ట్రంప్ మాజీ కోడలితో టైగర్ ఉడ్స్ ప్రేమాయణం

దాదాపు 120 మందితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న వివాదంలో కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని నాశనం చేసుకున్న గోల్ఫ్ స్టార్ టైగర్ ఉడ్స్ మెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాజీ కోడలు వెనీసా ట్రంప్‌తో ప్రేమలో పడ్డాడు.వివాదాస్పద గోల్ఫ్ స్టార్ టైగర్ ఉడ్స్ ప్రేమలో పడ్డారు. అది కూడా అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాజీ కోడలు వెనీసా ట్రంప్‌తో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే ప్రపంచానికి తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ' నువ్వు నా పక్కన ఉంటే నా జీవితం చాలా బాగుంటుంది' అని పేర్కొన్నారు. టైగర్ ఉడ్స్ మాత్రమే కాదు.. వెనీసా కూడా తన సోషల్ మీడియా ఖాతాలో ఉడ్స్‌తో కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసింది. వీరిద్దరికీ గతంలో రెండ్రెండు సార్లు పెళ్లిళ్లు అయ్యాయి. తమ భాగస్వాములతో విడిపోయి వేరుగా ఉంటున్నారు. ఇప్పుడు ఇద్దరూ ప్రేమలో పడ్డారు. గత కొంత కాలం నుంచి వీరి ప్రేమాయణం గురించి లోకల్ మీడియాలో వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడవి నిజమని తేలింది. ఉడ్స్ గోల్ఫ్ ఆటగాడిగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2003లో ప్రముఖ స్వీడిస్ మోడల్ ఎలిన్ నార్డెగ్రెన్‌ను పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, 2009లో ఉడ్స్ గురించి సంచలన విషయాలు బయటకు వచ్చాయి. పెళ్లయి భార్య ఉన్నా కూడా అతడు పలువురితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని తేలింది.





మనం ఒకటిగా నిలబడినప్పుడు, చిన్న చిన్న మార్పులే పెద్ద మార్పులుగా ఏర్పడతాయి. ఈ మార్పులు మనకు మాత్రమే కాదు, భవిష్యత్తు తరం కోసం కూడా ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈరోజు ఎర్త్ అవర్ సందర్భంగా ప్రకృతి రక్షణ కోసం మనం ఒక గంట పాట విద్యుత్ లైట్లను ఆపేయాలని నిపుణులు సూచించారు .ప్రపంచంలో ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో మంచి జీవనశైలిని పొందాలని ఆశిస్తారు. దాని కోసం పర్యావరణాన్ని మనం కాపాడుకోవడం చాలా ముఖ్యం. అందుకు కావలసిన మార్పులను తీసుకురావడంలో ఎర్త్ అవర్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో దీనిని ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అంటే ఇదే రోజు కోట్లాది మంది ప్రజలు ఓ గంటపాటు విద్యుత్ లైట్లను ఆపివేసి వాతావరణ మార్పులకు సహకరిస్తారు. ఇలా ఒక్క గంట పాటు అన్ని లైట్లను ఆపేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి ఎంతో తోడ్పాటునిచ్చినట్లు అవుతుందని నిపుణులు చెబుతున్నారు.2007లో వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (%ఔఔఖీ%) ఈ అనుబంధ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిని ప్రపంచంలోని ప్రజలకు వాతావరణ మార్పులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించారు. ఎర్త్ అవర్ ప్రారంభించిన తర్వాత, ఈ ఉద్యమం ప్రతి సంవత్సరం మార్చి 22న నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు రాత్రి 8:30 నుంచి 9:30 గంటల వరకు లైట్లు ఆపేసి వాతావరణ మార్పులకు సహకరిస్తున్నారు.2025లో ఎర్త్ అవర్ ప్రధానంగా "ప్రకృతి శక్తి" అనే థీమ్‌తో జరగనుంది. ప్రకృతి శక్తి అనేది వాతావరణ మార్పులను ఎదుర్కొవడంలో ప్రకృతికి సంబంధించిన విధానాలను ఎలాగైనా మనం అలవర్చుకోవాలని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఎర్త్ అవర్ యునైటెడ్ నేషన్స్ ప్రపంచ జల దినోత్సవంతో ఒకే రోజున జరుగుతుంది. ఇది మన సహజ వనరులను, ముఖ్యంగా నీటిని రక్షించడంపై మరింత ఫోకస్ చేయాలని గుర్తు చేస్తుంది.ప్రతి సంవత్సరం ఎర్త్ అవర్ ఈ సమయాన్ని వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి, శక్తి వినియోగం తగ్గించడానికి, గ్లోబల్ వార్మింగ్‌పై పోరాటం వంటి అనేక అంశాలను ప్రస్తావిస్తుంది. దీంతో పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరికి వారి బాధ్యతను గుర్తు చేస్తుంది. ఎర్త్ అవర్ ఒక చిన్న శక్తివంతమైన చర్య. లైట్లు ఆపటం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారీగా ఉన్న కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి ఒక అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమం. ఇది మనందరి జీవనశైలిలో మార్పు తీసుకురావడానికి ఒక మంచి సంకేతమని నిపుణులు అంటున్నారు.

ఒక గంట పాటు కృత్రిమ లైట్లు ఆపడం అనేది తక్కువ శక్తి వినియోగాన్ని ప్రేరేపిస్తుంది. ఇది ప్రజలను శక్తి వినియోగంపై ఆలోచించేలా చేస్తుంది. అలాగే అటు ఇంట్లోని పరికరాలు ఆపడం లేదా పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించడం వంటి అవకాశాల గురించి ఆలోచించే ఛాన్సుంది. ఈ ప్రపంచ ఉద్యమంలో మీరు కూడా రాత్రి 8:30 నుంచి 9:30 వరకు అన్ని లైట్లు ఆపివేసి పాల్గొనండి. మీరు ఎక్కడ ఉన్నా, చుట్టూ ఉన్న అనవసరమైన కృత్రిమ లైట్లను ఆపి, ఒక గంట పాటు మనం పర్యావరణ పరిరక్షణకు సహకరించవచ్చు.

## ట్రంప్‌ను గెలిపించుకున్నాక అమెరికా యువకుడి భార్య అరెస్టు! ఇప్పుడతడి పరిస్థితి ఏంటంటే..

ట్రంప్‌కు ఓటేసి గెలిపించుకున్న అమెరికన్‌కు భారీ షాక్ తగిలింది. వీసా గడువు ముగిసినందుకు అతడి భార్యను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో, అతడు దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయాడు. అయినా, ట్రంప్‌కు ఓటేసినందుకు తనకు విచారం ఏమీ లేదని స్పష్టం చేశాడు.వలసలపై ఉక్కుపాదం మోపుతానంటూ అధ్యక్ష ఎన్నికల సమయంలో ప్రచారాన్ని హోరెత్తించిన ట్రంప్ చివరకు అధికారంలోకి వచ్చాక విదేశీయులను భారీ స్థాయిలో సొంత దేశాలకు పంపిస్తున్నారు. అయితే.. ట్రంప్ బహిష్కరణలు చూసి మురిసిపోయిన ఓ అమెరికన్‌కు భారీ షాక్ తగిలింది. వలసల శాఖ అధికారులు చివరకు అతడి భార్యను కూడా అరెస్టు చేయడంతో అతడు ఒకింత షాక్ తిన్నాడు. అయినా, ట్రంప్‌కు ఓటేసినందుకు తనకు ఎటువంటి విచారం లేదని చెప్పాడు. ప్రస్తుతం ఈ ఉదంతం తెగ ట్రెండవుతోంది.బ్రాడ్లీ బార్టెల్ ట్రంప్‌కు మద్దతుదారు. అక్రమ వలసదారులను దేశం నుంచి తరిమేస్తాడన్న ఆశతో ట్రంప్‌కు ఇటీవలి ఎన్నికల్లో ఓటేసి గెలిపించుకున్నాడు. అయితే, బ్రాడ్లీ భార్య పేరు దేశస్థురాలు. 2019లో ఆమె వర్క్ స్టడీ వీసాపై అమెరికాకు వచ్చింది. ఆ తరువాత కరోనా సంక్షోభం రావడంతో వివిధ దేశాల మధ్య రాకపోకలన్నీ నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో ఆమెకు బ్రాడ్లీతో పరిచయం ఏర్పడింది. మొదట్లో బ్రాడ్లీ ఆమెను పలకరించి తన నెంబర్‌ను ఓ చిటీపై రాసి ఇచ్చాడు. కానీ ఆమె అతడిని లక్ష్య పెట్టలేదు. అతడిచ్చిన చీటీని కూడా పారేసింది. ఆ తరువాత ఇద్దరూ మరోసారి ఫేస్‌బుక్ ద్వారా కాంటాక్ట్‌లోకి వచ్చారు. అలా వారి పరిచయం మళ్లీ పెరిగి ప్రేమగా మారింది. చివరకు పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే, కరోనా ఆంక్షల కారణంగా హనీమూన్‌కు



వెళ్లలేకపోయారు.ఈ ఏడాది వారికి తీరిక చిక్కడంతో ఫిబ్రవరిలో హనీమూన్‌కు వెళ్లారు. అమెరికాకు వచ్చాక ఎయిర్‌పోర్టులో బ్రాడ్లీకి భారీ షాక్ తగిలింది. అధికారులు అతడి భార్య డాక్యుమెంట్లు చెక్ చేశారు. తాను అమెరికన్ కాదని, గ్రీన్ కార్డు కోసం ప్రయత్నిస్తున్నానని ఆమె చెప్పడంతో బ్రాడ్లీ కళ్లముందే ఆమె చేతికి బేడీలు వేసి అదుపులోకి తీసుకున్నారు. కళ్లముందే భార్య అరెస్టు కావడంతో తనకు నరకం కనిపించిందని బ్రాడ్లీ అన్నాడు. ప్రస్తుతం డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న ఆమెను బయటకు తీసుకురావడం కష్టంగా మారిందని చెప్పాడు. ఓ లాయర్‌ను కూడా నియమించుకున్నట్టు వెల్లడించాడు. వ్యవస్థ మొత్తం చెత్తగా ఉందని, దీనికి ట్రంప్‌ను బాధ్యులను చేయలేమని కూడా అన్నాడు. వ్యవస్థను బాగుచేసే అవకాశమే ట్రంప్‌కు ఇంకా రాలేదని వత్తాసు పలికాడు. అయితే, ట్రంప్‌కు ఓటేసినందుకు తనకు తగిన శాస్తి జరిగిందంటూ అనేక మంది ఆన్‌లైన్‌లో విషంక్కారని వాపోయాడు. తనకు మాత్రం ట్రంప్‌కు ఓటేసినందుకు ఎటువంటి విచారం లేదని అన్నాడు.

## ఎగిరే విమానంలో లేడీ రచ్చ.. చివరికి తగులబెట్టే ప్రయత్నం

అత్యంత కీలకమైన విమాన భద్రతా నియమాలను ధిక్కరిస్తూ, విమానంలో మహిళ చేసిన నిర్వాకం సిబ్బందిని విస్తుపోయేలా చేసింది. ప్రయాణీకుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారాయి. వైరల్ న్యూస్ ఇస్తాంబుల్ నుంచి సైప్రస్ వెళ్లే విమానంలో ప్రయాణిస్తోన్న ఒక మహిళ, ఫ్లైట్ లోని వాళ్లందర్నీ బెంబేలెత్తించింది. తోటి ప్రయాణీకుల్ని.. విమాన సిబ్బందిని ఆగమాగం చేసింది. విమానంలో ఏకంగా సిగరెట్ వెలిగించిన ఆమె, ధూమపానం చేసింది. పొగ బయటకు వదలడంతో పరిస్థితిని గమనించిన విమాన సిబ్బంది ఒక్కసారిగా ఆమె దగ్గరకు చేరుకుని సిగరెట్ లాక్కునే ప్రయత్నం చేశారు. అయితే, సిగరెట్ ఇవ్వకపోవడమే కాదు, మరో చేతితో లైటర్ వెలిగించి ఏకంగా విమానాన్నే అంటించే ప్రయత్నం చేసింది.సీట్ కవర్స్ తగులబెట్టేందుకు ప్రయత్నించగా ఎయిర్ హోస్టెస్ అతికష్టం మీద నిలువరించారు. అయినా తగ్గని ఆమె, అక్కడున్న నాప్కిన్ అంటించేకు తెగించింది. అయితే, ఎట్టకేలకు వాటర్ బాటిల్ లోని నీళ్లు పోసి మహిళా సిబ్బంది సదరు మహిళ చర్యల్ని అడ్డుకున్నారు. ఈ దృశ్యాలు ఇప్పుడు సోషల్



మీడియాలో వైరల్ అవుతున్నాయి. అత్యంత కీలకమైన విమాన భద్రతా నియమాలను ధిక్కరిస్తూ, విమానంలో ఆ మహిళ చేసిన నిర్వాకాన్ని నెటిజనం ఎండగడుతున్నారు. సేఫ్టీ ప్రోటోకాల్ పాటించకుండా సదరు మహిళా ప్రయాణీకురాలి నిర్లక్ష్యపు ప్రవర్తనను చాలా మంది ఖండిస్తున్నారు. ఒక్కరి చిన్న ఉల్లంఘన సైతం విమానంలో ఉన్న అందరి ప్రాణాలకీ ముప్పును తెచ్చిపెడతాయని మండిపడుతున్నారు.

## గోల్డ్ కార్డుల కోసం క్యూ

అమెరికాలో శాశ్వత నివాసం కోసం ట్రంప్ ప్రవేశపెట్టిన గోల్డ్ కార్డ్ పథకానికి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ వీసా ద్వారా %వి%5 మిలియన్ చెల్లించి శాశ్వత నివాసం పొందవచ్చు, అయితే పౌరసత్వం తీసుకోవడం వ్యక్తిగత నిర్ణయంగా ఉంటుంది.




అమెరికాలో శాశ్వత నివాసం కోసం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన గోల్డ్ కార్డ్ (గోల్డెన్ వీసా)లకు మంచి ఆదరణ లభిస్తోందని వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లట్నిక్ తెలిపారు. ఎవరైనా అయిదు మిలియన్ డాలర్లు (సుమారు రూ.43 కోట్లు) చెల్లించి అమెరికాలో శాశ్వతంగా నివాసం ఉండొచ్చు. అమెరికా పౌరసత్వం తీసుకోవాలా, వద్దా అన్నది వారి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. శాశ్వత పౌరసత్వం తీసుకున్నా మధ్యలో రద్దు చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ గోల్డెన్ వీసా పొందడానికి చాలా మంది లైనులో ఉన్నారని లట్నిక్ చెప్పారు. కేవలం ఒక్క రోజులోనే 1,000 కార్డులు విక్రయించామని తెలిపారు. ఈ పథకాన్ని రెండు వారాల్లో అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను ఎలాన్ మస్క్ రూపొందిస్తున్నారని తెలిపారు.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలాన్ని కేటాయించాలి

**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
తెలంగాణ బడ్జెట్ 2025-26 సమావేశాల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... 2023లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళా శాలను మంజూరు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఇటు డిగ్రీ విద్యార్థులకు, అటు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటి స్థలంలో ఐదు ఎకరాలను కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చు. ఈ కళాశాల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చేసిన వారమవుతామని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**-కూన శ్రీశైలం గౌడ్**





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన నియోజకవర్గ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



**జనగామ, ప్రజాజ్వాల:**
రాష్ట్ర ముదిరాజ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డబోయిన హరికుమార్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ అడ్వకేట్ సంఘం సభ్యులు రెడ్డబోయిన రాజు ముదిరాజ్, ఇట్టబోయిన జోష్న ముదిరాజ్, బండి మదుసూదన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులకు కార్పొరేషన్ నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందేలా కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజ్ కులస్తులు చాలా వరకు వెనుకబడి ఉన్నారని వారి అభ్యున్నతి కొరకు కృషి చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో ముదిరాజులకు అన్ని రిజర్వేషన్లలో సముచిత స్థానం కల్పించడంలో తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

# సర్వే నెంబర్772లోని ప్రభుత్వ భూమిని రక్షించండి


**వావిలాల భూ సంరక్షణ సమితి సభ్యుల వినతి**





**జనగామ జిల్లా, ప్రజాజ్వాల:**
జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామకంఠంలో గల సర్వే నెంబర్772 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని వావిలాల భూసంరక్షణ సమితి సభ్యులు అనపర్తి కిరణ్, అనపర్తి శ్రీను తదితరులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు పత్రిక ప్రకటనలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వావిలాల గ్రామ కంఠంలోని సర్వే నెంబర్772లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి విక్రయించడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేపట్టారని గత వారం జిల్లా కలెక్టర్ , ఆర్డిఓ లతో పాటు పాలకుర్తి తహశీల్దార్ లకు, బెల్ట్ షాపు ఏర్పాటు చేశారని ఎక్సైజ్ పోలీసులకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అయినప్పటికి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించి తగు చర్య తీసుకోవాలని, ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయగలరని లేదా ప్రజా సంక్షేమ ప్రజాప్రయోజనార్థం వినియోగించగలరని వావిలాల భూ సంరక్షణ సమితి తరపున కోరుతున్నామని సభ్యులు అనపర్తి కిరణ్, అనపర్తి శ్రీను తదితరులు ప్రకటనలో పేర్కొన్నారు.





# ఘనంగా టివిఆర్ మోడల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ మండలం అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హై స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు విచ్చేసిన తల్లిదండ్రులతో జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం వెల్కమ్ డ్యాన్స్ తో ప్రారంభించి చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు యుకెజి పూర్తిచేసుకుని ప్రైమరీ సెక్షన్ 1వ తరగతిలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి ప్రమోట్ చేసిన పత్రాలను సర్టిఫికెట్లను అందజేశారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి వాటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో సబ్జెక్ట్ బేసిడ్ లేర్న్ విధానంతో విద్యార్థుల నిష్ణాతులుగా తీర్చిదిద్ది చిన్నారులని ఒకటో తరగతికి ప్రమోట్ అయ్యేలా నూతన విద్యా విధానంతో మదర్ టీచర్స్ ద్వారా విద్యాబోధన అందించడం టివిఆర్ ప్రత్యేకత విచ్చేసిన తల్లిదండ్రులు తమ చిన్నారుల స్పీచెస్, పాట పాడిన విధానం, చక్కటి డాన్స్ లను చూసి ఆనందంతో పొంగిపోయారు. పాఠశాల విద్యా విధానం తృప్తినిచ్చాయని టీచర్స్ తీసుకుంటున్న శ్రద్ధ, తల్లిదండ్రులను మరిచే విధంగా ఆప్యాయంగా విద్యను బోధిస్తున్న టీచర్స్ ని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్కేజి పట్టభద్రులు,యుకెజి విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎం జయరాజ్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ నూతన మండల కమిటీ ఎన్నిక

**-పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**-ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కెవై ప్రణయ్**

**-రాజేంద్రనగర్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా జె తనిష్క్ యాదవ్, ఈ శ్రీకాంత్..**






**రాజేంద్రనగర్, ప్రజాజ్వాల:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పైన అనేక పోరాటాలు చేసిందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ అన్నారు. స్వతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే లక్ష్యాలను పెట్టుకొని పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో గత 6 యేండ్లు నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ 8,258 కోట్లు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని 23,108 కోట్లు కేటాయింపు చేసినది అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు యేమాత్రం సరిపోవని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో గతం కంటే 0.2% మాత్రమే పెంచారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగం సమస్యల్లో పరిష్కరించాలని హెచ్చరించారు.. రాజేంద్రనగర్ మండల్ కమిటీ ఉపాధ్యక్షులు డి.సంజయ్, ఆర్.కౌశిక్, జై.కిషోర్, ఏ సంజయ్ సహాయ కార్యదర్శి డి రాజు, ఆర్ మహేష్, ఎన్ తులసిప్రియ, జి కౌశిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏం కమలేష్, ఎస్ వంశీ, జె కార్తీక్, ఏం అనిత, కుమార్ లతో కమిటీని ఎన్నుకున్నారు.

# ఎన్పిఆర్డి మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ గా సాయమ్మ ఎన్నిక



**హైదరాబాద్, ప్రజాజ్వాల:**
దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) మహిళా దివ్యాంగుల రాష్ట్ర సదస్సు మార్చి 22,23న హైదరాబాద్ లో నిర్వహించిన సదస్సు లో ఎన్పిఆర్డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీని 27మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం కాన్సానపల్లి గ్రామానికి చెందిన సి సాయమ్మ రాష్ట్ర కన్వీనర్ గా, పఠాన్ చెరువు నుండి జయలక్ష్మి రాష్ట్ర కో కన్వీనర్ గా, మేరీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 15 జిల్లాల నుండి 100 మంది మహిళా దివ్యాంగులు సదస్సుకు హాజరు అయ్యారని, సదస్సులో రాష్ట్రంలో మహిళా దివ్యాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారని తెలిపారు. సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా దివ్యాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, మహిళలతో సమానంగా మహిళా దివ్యాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసిందని తెలిపారు.

# ఘనంగా బంగారు మైసమ్మ తల్లి బోనాలు

**-ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
బంగారు మైసమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆకాంక్షించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ మెట్టుకాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్ లో బంగారు మైసమ్మ తల్లి బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, యాది రెడ్డి, పరుష శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, మంజునాథ్, గణేష్, సుందరాజు, జగన్, మురుగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గాదెపాక రాంమల్లు(రిక్షా) కుటుంబానికి చేయూత

### -నిత్యవసరాలు అందజేసిన అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి ,ప్రజాజ్వాల:**
పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన గాదెపాక రాంమల్లు(రిక్షా) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకొని వారి కుటుంబసభ్యులను పరామర్శించిన అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మంగళవారం 25కేజీల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలను వ్యాపార వేత్త తాళ్లపల్లి రత్నాకర్ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తో పాటు జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పిట్టల శ్రీను మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### -ముఖ్య అతిథిగా ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి






**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, రంగయ్య, కోలన్ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా నగదు రికవరీ..

### అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చిన రాజ్యసభ చైర్మన్



**ఢిల్లీ: -ప్రజాజ్వాల ప్రతినిధి**
ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశంసించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతిన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చించేందుకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అఖిలపక్ష సమావేశానికిపిలుపునిచ్చారు. ఈ వ్యవహారం తీవ్రమైనదిగా చైర్మన్ అభివర్ణించారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్లు చెప్పారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో చైర్మన్ అన్నారు.

# అనుమతులు వేర్వేరు... నిర్మాణం ఒకే చోట...

### -నిబంధనలను ఉల్లంగిస్తున్న నిర్మాణదారులు, -పట్టించుకోని నిజాంపేట్ మున్సిపల్ అధికారులు
### -బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
### -ఎన్ఎంసి కమిషనర్ కు రమణి మాల్యాల ఫిర్యాదు








**నిజాంపేట్, ప్రజాజ్వాల :**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, పొందిన అనుమతులకు కడుతున్న అంతస్తులకు పొంతనే లేదని ఆశా ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల ఆరోపించారు. మంగళవారం బాచుపల్లి సాయినగర్ సర్వే నెంబర్ 186 ప్లాట్ నెంబర్ 345, 344 నందు రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవనంగా నిర్మించడమే కాకుండా జి ప్లస్ టు అనుమతులతో జిం5 అంతస్తుల అక్రమ నిర్మాణం, రోడ్డు ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రమణి మాల్యాల కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాచుపల్లి లోని సాయినగర్ సర్వే నెంబర్ 186, వార్డ్ నెంబర్ 345,344 నందు రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవన నిర్మాణం చేయడం, జిం2 అనుమతులతో జిం5 అంతస్తుల అక్రమ నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 300గజాల స్థలంలో ఐదంతస్తుల నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణలతో ప్రభుత్వ ఆదాయాన్ని కోల్పోవడమే కాకుండా వాటిని కొనుగోలు చేసే ప్రజలు మోసపోయే ప్రమాదముందని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులకు విరుద్ధంగా అంతస్తులు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భవనాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకొని సరైన అనుమతులు తీసుకునే విధంగా ప్రోత్సహించడం వల్ల మున్సిపాలిటీకి ఆర్థిక వనరులు చేకూరే అవకాశం ఉంటుందని సూచించారు.

# తెలంగాణలోని ప్రముఖ శైవక్షేత్రాలు



**హైదరాబాద్ - ప్రజాజ్వాల ప్రతినిధి**
హిందువులకు ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. ప్రతినెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి వస్తుండగా.. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శివరాత్రి సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, వేయి స్తంభాల గుడి, కొమురవెల్లి మల్లన్న ఆలయం ఇలా ప్రముఖ ఆలయాలకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. శివరాత్రి పర్వదినం రోజున రాత్రి జాగరణలతో పాటు విశేష పూజలు, అభిషేకాలు చేస్తారు. శివరాత్రి సందర్భంగా తెలంగాణలో ఉన్న ప్రముఖ శైవ ఆలయాల గురించి ఓ సారి తెలుసుకుందాం..!వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం..దఈ ప్రముఖ శైవక్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో ఉన్నది. పరమేశ్వరుడు ఇక్కడ రాజరాజేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. హైదరాబాద్కు దాదాపుగా 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇంద్రుడి బ్రహ్మహత్య పాపాన్ని నివారించిన క్షేత్రంగా పురాణాల్లో ఉన్నది. ఆలయంలో శివరాత్రి వేడుకలు మూడురోజుల పాటు జరుగుతాయి. వేడుకలకు తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. మహాశివరాత్రి రోజున భక్తులు ఇక్కడే శివనామస్మరణలు చేస్తూ జాగరణ చేస్తారు.కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం.. మల్లికార్జున స్వామి దేవాలయం సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ఉన్నది. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నది. దాదాపు 500 సంవత్సరాల కిందట ఇక్కడ మహేశ్వరుడు మల్లన్నగా కొలువుదీరి పూజలు అందుకుంటున్నాడు. ఇక్కడ సంక్రాంతికి జరిగే పట్నాల వేడుకలను చూసేందుకు రెండు కండ్లు సరిపోవు. సంక్రాంతికి ముందు మల్లికార్జున స్వామి కల్యాణం ఎంతో వైభవంగా జరుగుతుంది. సంక్రాంతి నుంచి ఉగాది వరకు ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చి బోనాలు సమర్పిస్తుంటారు. రామప్ప.. రామలింగేశ్వరస్వామి.. రామలింగేశ్వరస్వామి ఆలయంలో ములుగు జిల్లా పాలంపేటలో ఉన్నది. వరంగల్కు 77 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ ఆలయాన్ని కాకతీయులు నిర్మించారు. ఇక్కడ శివుడు రామలింగేశ్వరుడిగా భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారిని రుద్రేశ్వరుడిగాను పూజలందుకుంటాడు. అద్భుతమైన శిల్పకళా సంపదకు రామప్ప ఆలయం నిలయం. ఈ ఆలయ నిర్మాణం వరంగల్లోని ప్రసిద్ధ ఘనపూర్ దేవాలయాలన్ని పోలి ఉంటుంది. ఒక్కసారైనా ఆలయాన్ని ప్రతీ ఒక్కరూ దర్శించాల్సిందే. రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందింది.కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం.. ఈ క్షేత్రం జయశంకర్భూపాలపల్లిలో ఉన్నది. తెలంగాణవ్యాప్తంగా ఆలయం అందరికీ తెలిసిందే. ఈ క్షేత్రంలోనే యముడికి పరమశివుడు దర్శనమిచ్చాడు. అందుకే ఇక్కడ శివుడు కాళేశ్వరుడిగా, ముక్తేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఇక్కడ రెండు శివలింగాలు కనిపిస్తాయి. మొదట కాళేశ్వరుడిని దర్శించుకున్నాకే.. ముక్తేశ్వరుడిని దర్శిచుకుంటారు. లింగాలకు రెండు రంధ్రాలు కనిపిస్తాయి. వాటిలో నీళ్లు పోస్తే ఒక ధార వెళ్లి గోదావరి నదిలో.. మరొకధార ప్రాణహిత సంగమంలో కలుస్తాయని భక్తుల విశ్వాసం.కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం.. వేయిస్తంభాల గుడి.. హన్మకొండవేయిస్తంభాల ఆలయం హన్మకొండలో ఉన్నది. యావద్దేశంలోనే ప్రసిద్ధి. 12వ శతాబ్దంలో కాకతీయ రాజు రుద్రమదేవుడు నిర్మించాడు. ఈ ఆలయం త్రికూటాత్మకంగా ఉంటుంది. ఇందులో శివుడు, విష్ణుమూర్తి, సూర్యభగవానుడు కొలువై ఉన్నారు. కాకతీయుల శిల్పకళా శైలితో అలరారే ఈ త్రికూటాలయంలో నక్షత్రాకార పీఠంపై రుద్రేశ్వరుడు లింగ రూపంలో పూజలందుకుంటున్నాడు. ప్రధానాలయం తూర్పుకు అభిముఖంగా అధ్భుతమైన వాస్తుకళతో అలరారుతూ చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది. ఆలయ ముఖమండపానికి ఉత్తరాభిముఖంగా నందీశ్వరుడి విగ్రహం నల్లరాతితో మలచబడి.. కల్యాణ మండపం, ప్రధాన ఆలయాలకు మధ్య ఠీవీగా దర్శనమిస్తుంది.కీసరలో రామలింగేశ్వరుడిగా.. రామలింగేశ్వర స్వామి హైదరాబాద్కు కూతవేటు దూరంలో కీసరలో ఉంటుంది. ఇక్కడ రాముడు పూజ చేసేందుకు ఓ లింగాన్ని వారణాసి నుంచి తీసుకురావాలని హనుమంతుడికి చెబుతాడు. అక్కడికి వెళ్లిన ఆంజనేయుడు అక్కడ 101 లింగాలను చూస్తాడు. ఏది తీసుకురావాలో తెలియక అన్నింటిని తీసుకువస్తాడు. అప్పటికే ఆలస్యం కావడంతో శివుడే ప్రత్యక్షమై రాముడికి లింగాన్ని ప్రసాదించినట్లుగా స్థలపురాణం. తాను తెచ్చిన లింగాలకు పూజించలేదనే అలకతో వాయుపుత్రుడు లింగాలనే విసిరేస్తాడని.. అందుకే కీసరలో ఎక్కడ చూసినా శివలింగాలే కనిపిస్తాయని చెబుతుంటారు. ఛాయా సోమేశ్వర ఆలయం.. ఈ ఆలయం నల్లగొండ జిల్లా కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలోని పానగల్లో ఉంది. ఇక్కడ శివుడు సోమేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఈ ఆలయానికి ఎంతో విశిష్టత, ప్రత్యేకత ఉన్నది. శాస్త్రవేత్తలకు సైతం ఈ ఆలయం సవాల్విసురుతున్నది. ఈ ఆలయంలోని శివలింగంపై నిత్యం నీడ ఉండడం ప్రత్యేకత. గర్భాలయంలో ఉన్న శివలింగం వెనుక ఉన్న గోడపై పగలు మొత్తం కనిపించే.. సూర్యరశ్మితో సంబంధం లేని స్తంభాకార నీడ పడడం ఇక్కడ విశేషం. ఆ సమీపంలోనే పచ్చల సోమేశ్వరాలయం ఉంటుంది. నవరత్నాల్లో ఒకటైన పచ్చరాయితో ఈ లింగాన్ని మలిచారు. కాకతీయ సామంతరాజుల కాలంలో ఈ ఆలయాలను తీర్చిదిద్దారు.ఐనవోలు మల్లన్న క్షేత్రం..ఐనవోలు మల్లికార్జున క్షేత్రం వరంగల్జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రాన్ని ఆరో విక్రమాదిత్యుడి మంత్రి అయ్యనదేవుడు క్రీస్తుశకం 1076లో నిర్మించినట్లుగా చరిత్ర చెబుతున్నది. ఈ ఆలయంలో పరమేశ్వరుడు.. లింగరూపంలో కాకుండా భీకరంగా విగ్రహరూపంలో దర్శనమిస్తాడు. ఇక్కడ వార్షిక ఉత్సవాలు ప్రతియేటా శివరాత్రి సందర్భంగా జరుగుతాయి. పాంచాహ్నిక దీక్షతో.. ఐదురోజుల పాటు అయిదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. రోజుకో వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహర్తిన్నారు. ప్రతీ మాసశివరాత్రిరోజున మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, శాంతికల్యాణం, రుద్రహోమం నిర్వహిస్తారు.జడల రామలింగేశ్వరస్వామి.. ఈ ఆలయం నార్కట్పల్లిమండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో చెర్వుగట్టులో ఉన్నది. ఆ గ్రామానికి తూర్పు వైపున ఒక చెరువు, ఆ చెరువు గట్టున పార్వతీ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం ఉంది. ఆలయానికి పశ్చిమాన కొండపై జడల రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. శివలింగంపై జడల మాదిరిగా రేఖలు కనిపిస్తాయి. దాంతో ఈ శివలింగాన్ని పరశురాముడు ప్రతిష్ఠించడం వలన, కొండ దిగువున పార్వతీదేవి కొలువైవున్న కారణంగా ఈ స్వామిని పార్వతీ జడల రామలింగేశ్వరుడిగా పిలుస్తుంటారు. పరశురాముడు ఈ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ప్రతీతి. క్షత్రియ సంహారానంతరం, తన పాప ప్రక్షాళన కోసం పరశురాముడు 108 శివలింగాలను ప్రతిష్టించాడనీ, ఆయన ప్రతిష్టించిన 108 శివలింగాలలో చివరి లింగం జడల రామలింగేశ్వర స్వామిదని స్థలపురాణం. ఏటా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

# ఢిల్లీ ఉత్కంఠ విజయం.. కట్‌చేస్తే.. పాయింట్ల పట్టికలో కీలక మార్పు..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి మే 25 వరకు జరుగుతుంది. గత సీజన్ లాగే, ఈసారి కూడా 10 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నాయి. ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ క్రమంలో పాయింట్ల పట్టికలో ఏ జట్టు అగ్రస్థానంలో ఉందో తెలుసుకుందాం.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి మే 25 వరకు జరుగుతుంది. గత సీజన్ లాగే, ఈసారి కూడా 10 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నాయి. 2025 లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగగా, చివరి లీగ్ మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగనుంది. ప్లేఆఫ్ మ్యాచ్‌లు హైదరాబాద్, కోల్‌కతాలో జరుగుతాయి. ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు గరిష్టంగా 5 సార్లు టోర్నమెంట్‌ను గెలుచుకున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది.




# ఢిల్లీపై ఓటమితో లక్నోకు గుడ్‌న్యూస్.. హైదరాబాద్‌తో మ్యాచ్‌కు సిద్ధమైన రూ. 9.75 కోట్ల ప్లేయర్?



రిషబ్ పంత్ కెప్టెన్సీలో లక్నో సూపర్ జెయింట్స్ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ చేతిలో ఓడిపోయింది. కానీ, ఇప్పుడు ఒక ఫాస్ట్ బౌలర్ ఫిట్‌గా ఉండటంతో రిషబ్ పంత్ జట్టుకు పెద్ద ఉపశమనం లభించినట్లైంది. ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్‌కు బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, ఆర్‌సీబీ వంటి జట్లు ఐపీఎల్ 2025 సీజన్‌లో తమ తొలి మ్యాచ్‌లోనే విజయంతో ఖాతా తెరిచాయి. రిషబ్ పంత్ కెప్టెన్సీలో లక్నో సూపర్ జెయింట్స్ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ చేతిలో ఓటమి పాలైంది. దీని తరువాత, రిషబ్ పంత్ నాయకత్వంలోని లక్నోకు పెద్ద ప్రయోజనం లభించింది. ఆ జట్టు డాషింగ్ ఫాస్ట్ బౌలర్ అవేష్ ఖాన్ ఇప్పుడు జట్టులో చేరడానికి పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించారు. ఫిట్‌గా మారిన అవేష్ ఖాన్..నిజానికి, అవేష్ ఖాన్ కొంతకాలంగా కుడి కాలు మోకాలికి నొప్పితో బాధపడుతున్నాడు. కానీ, ఇప్పుడు అతను కోలుకోవడం పూర్తయింది. బీసీసీఐ వైద్య బృందం అతనికి ఐపీఎల్ ఆడటానికి అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది జనవరి నుంచి అవేష్ ఖాన్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. కాగా, భారతదేశం తరపున చివరి టీ20 మ్యాచ్ గత ఏడాది నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగింది. కానీ, ఇప్పుడు అతను లక్నో జట్టులో చేరడం ద్వారా ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. అవేష్ ఖాన్ పై కోట్ల వర్షం..అవేష్ ఖాన్ గురించి చెప్పాలంటే, అతను ఎప్పుడు జట్టులో చేరతాడో ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు . కానీ, మార్చి 27న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌కు అతను జట్టులో చేరవచ్చని భావిస్తున్నారు. లక్నో జట్టు రూ.9.75 కోట్లు చెల్లించి అవేష్ ఖాన్‌ను తమ జట్టులో చేర్చుకుంది. ఐపీఎల్‌లో నాలుగు ఫ్రాంచైజీలకు ఆడుతున్న అవేష్ ఇప్పటివరకు 63 మ్యాచ్‌ల్లో బౌలింగ్ చేసి 74 వికెట్లు పడగొట్టాడు.

# అంకుల్ మీరు ఇక మారరా! ఢిల్లీపై ఓటమితో పంత్ కి వార్నింగ్ ఇచ్చిన ఓనర్?



ఐపీఎల్ 2024లో లక్నో సూపర్ జెయింట్స్ తమ తొలి మ్యాచ్‌లో ఓడిపోవడంతో యాజమాని సంజీవ్ గోయెంకా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కెప్టెన్ రిషబ్ పంత్‌తో పాటు కోచ్ జస్టిన్ లాంగర్‌తో కూడా సీరియస్‌గా మాట్లాడినట్లు తెలుస్తోంది. గత సీజన్‌లో కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై ఒత్తిడి పెంచిన గోయెంకా, ఇప్పుడు పంత్‌ను కూడా అదే పరిస్థితిలోకి నెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. యాజమాన్యం తరచుగా ఆటగాళ్లపై ఒత్తిడి పెంచడం వల్ల జట్టు విజయం సాధించలేకపోతుందనే అభిప్రాయం నెటిజన్లలో వ్యక్తమవుతోంది. ఐపీఎల్‌లో ఆటగాళ్లు ఎంత ప్రెజర్‌లో ఉంటారో అందరికీ తెలిసిందే. కానీ ఒక్కో ఫ్రాంచైజీ యాజమాన్యం వారి టీమ్‌ను ఎలా హ్యాండిల్ చేస్తుందనేది కీలకం. కొన్ని జట్లు తమ ఆటగాళ్లపై పూర్తి నమ్మకం ఉంచి ప్రోత్సహిస్తే, మరికొన్ని ఫ్రాంచైజీలు ఓటమిని జీర్ణించుకోలేక ఆటగాళ్లపై ఒత్తిడి పెంచుతాయి. లక్నో సూపర్ జెయింట్స్ యాజమాని సంజీవ్ గోయెంకా రెండో వర్గంలోకే వస్తారు. గత సీజన్‌లో కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై అసంతృప్తిగా ఉన్న గోయెంకా, ఈసారి అదే పరిస్థితిని రిషబ్ పంత్‌కు తీసుకువచ్చారని చెప్పుకుంటున్నారు. లక్నో సూపర్ జెయింట్స్ ఈ సీజన్‌ను ఓటమితో ప్రారంభించింది. తమ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో 1 వికెట్ తేడాతో పరాజయం పాలైంది. అయితే ఆ మ్యాచ్‌లో గెలుపు చివరి వరకు లక్నో వైపే ఉంది. కానీ అశుతోష్ శర్మ (31 బంతుల్లో 66 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్ ఆడడంతో గెలుపు ఢిల్లీకి చేజారింది. ఈ ఓటమిని జీర్ణించుకోలేని లక్నో యజమాని సంజీవ్ గోయెంకా, కెప్టెన్ రిషబ్ పంత్‌ను పిలిచి సీరియస్‌గా మాట్లాడినట్లు వీడియోలు బయటకొచ్చాయి. అంతేకాదు, కోచ్ జస్టిన్ లాంగర్‌తో కూడా గంభీరంగా చర్చించినట్లు కనిపించింది. గత సీజన్‌లో కూడా గోయెంకా టీమ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అప్పట్లో కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై నేరుగా అసహనం వ్యక్తం చేస్తూ, అతన్ని పబ్లిక్‌గా విమర్శించారు. ఇప్పుడు అదే తీరు రిషబ్ పంత్ విషయంలోనూ కనబడుతుండటంతో లక్నో జట్టులో మళ్లీ అదే పరిస్థితి ఏర్పడనుందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. గతంలో రైజింగ్ పూణె సూపర్ జెయింట్స్ యజమానిగా ఉన్నప్పుడు గోయెంకా ధోనీని కెప్టెన్సీ నుంచి తప్పించి స్టీవ్ స్మిత్‌ను నియమించిన విషయం కూడా గుర్తుచేస్తున్నారు. యాజమాన్యం తీరు మారాలని సూచనలుఒక ఫ్రాంచైజీకి మంచి ఆటగాళ్లు, మంచి యాజమాన్యం రెండూ కీలకం. కానీ లక్నో యాజమాన్యం తరచుగా ఆటగాళ్లపై ఒత్తిడి పెంచడం వల్ల జట్టులో అసంతృప్తి పెరుగుతుందని అభిమానులు అంటున్నారు. కేవలం ఓటమికి ఒక ఆటగాళ్లను బాధ్యులుగా భావించకుండా, మేనేజ్‌మెంట్ సపోర్ట్ అవసరమని నెటిజన్లు సూచిస్తున్నారు. లక్నో యాజమాన్యం తమ తీరు మార్చుకోకపోతే, జట్టుకు మంచి ఫలితాలు రావడం కష్టమని అంటున్నారు.

# రాసి పెట్టుకో సాంబా.. ఐపీఎల్ 2025లో ఫైనల్ చేరే జట్లు ఇవే: శిఖర్ ధావన్



ఐపీఎల్ 2025లో ప్రతిరోజూ ఉత్కంఠ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. కొన్ని మ్యాచ్‌లు చివరి ఓవర్ వరకు సాగుతున్నాయి. ఈ క్రమంలో శిఖర్ ధావన్ ఐపీఎల్ 2025లో ఫైనల్ చేరే రెండు జట్లను అంచనా వేశాడు. అయితే, ఈ రెండు జట్లు 18వ సీజన్ తొలి మ్యాచ్‌లో పరాజయం పాలవ్వడం గమనార్హం. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ భారతదేశంలో జరుగుతోంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ ఒక పెద్ద అంచనా వేశాడు. శిఖర్ ధావన్ ఐపీఎల్ 2025 ఫైనల్‌కు చేరుకోగల రెండు జట్లను పేర్కొన్నాడు. స్టార్ స్పోర్ట్స్ తన అధికారిక ఖాతా నుంచి ఒక వీడియోను షేర్ చేసింది. దీనిలో శిఖర్ ధావన్ 2025 కోసం రెండు ఫైనలిస్ట్ జట్లను సూచించాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లు ఫైనలిస్టులుగా బరిలోకి దిగుతాయని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. శిఖర్ ధావన్ ఈ అంచనా సరైనదో కాదో కాలమే చెబుతుంది. కానీ, ప్రస్తుతానికి కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్రత్యేక ఆరంభం పొందలేదు. ఈ రెండు జట్లు తమ మొదటి మ్యాచ్‌లోనే ఓటమిని చవిచూడాల్సి రావడం గమనార్హం. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్‌రైడర్స్ కాగితంపై బలమైన జట్టుగా కనిపించినప్పటికీ, సీజన్ ప్రారంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. మరోవైపు, ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌తో చెపాక్ మైదానంలో ఆడింది. అక్కడ 4 వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఇటువంటి పరిస్థితిలో, ఈ రెండు బలమైన జట్లు ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఎలా పురోగమిస్తాయో చూడటం చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

# CSKతో మ్యాచ్ లో భువనేశ్వర్ కుమార్ ఆడతాడా? లేదా?



భువనేశ్వర్ కుమార్ తన గాయాన్ని అధిగమించి తరపున మళ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. మార్చి 28న జరగనున్న మ్యాచ్‌కు భువీ అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అతని రీ-ఎంట్రీ బౌలింగ్ విభాగానికి బలాన్ని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. భువీ గెలుస్తాడా లేక బ్యాటర్లు అతనిపై ఆధిపత్యం ప్రదర్శిస్తారా అన్న ఉత్కంఠ అభిమానులను ఉత్కంఠలో ఉంచుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అనుభవజ్ఞుడైన పేసర్ భువనేశ్వర్ కుమార్ తిరిగి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నాడు. మార్చి 28న చెన్నైలోని చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరగనున్న మ్యాచ్‌లో భువి ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్వల్ప గాయంతో 2025 మొదటి మ్యాచ్‌కు దూరమైన ఈ సీనియర్ బౌలర్, ఇప్పుడు తన ఫ్రాంచైజీ తరపున అరంగేట్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. మార్చి 24న అధికారిక సోషల్ మీడియా ద్వారా భువనేశ్వర్ పునరాగమనం గురించి బలమైన సంకేతం ఇచ్చింది. ఫ్రాంచైజీ తన బౌలర్ల చిత్రాన్ని పోస్ట్ చేసి, "భువి ఎప్పటికన్నా త్వరగా, ధైర్యంగా తిరిగి చర్యలోకి దిగుతాడు!" అంటూ క్యాప్షన్ జోడించింది. భువి అపార అనుభవం కలిగిన పేసర్. ఇప్పటివరకు 176 మ్యాచ్‌లు ఆడి, 7.56 ఎకానమీ రేటుతో 181 వికెట్లు పడగొట్టాడు. అతని రి-ఎంట్రీ బౌలింగ్ విభాగానికి గణనీయమైన బలాన్నిస్తుంది. ముఖ్యంగా పవర్‌ప్లే ఓవర్లలో భువి అదిరిపోయే స్వింగ్ బౌలింగ్‌ను అందించగలడు. ఇది వంటి శక్తివంతమైన బ్యాటింగ్ లైనప్‌ను ఎదుర్కొనడానికి అనుకూలంగా మారొచ్చు. భువనేశ్వర్ గైర్హాజరీలో, యువ జమ్మూ %డ% కాశ్మీర్ పేసర్ రసిఖ్ సలాం ఆడే అవకాశం పొందాడు. అతను కొంచెం రన్స్ లీక్ చేసినప్పటికీ, మూడు ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి, 10వ ఓవర్లో సునీల్ నరైన్ కీలకమైన వికెట్‌ను తీసి విలువైన బ్రేక్‌థ్రూ అందించాడు. ఇదే సమయంలో, ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 2/22 వికెట్లు తీసి తన ప్రతిభను చాటాడు. యష్ దయాల్ మూడు ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి స్లాగ్ ఓవర్లలో ఒక వికెట్ తీసుకున్నాడు. ఈ ప్రయత్నాలు కలిసి కోల్‌కతా నైట్ రైడర్స్ ను 174/8కే పరిమితం చేశాయి. ఈ లక్ష్యాన్ని %=జదీ% 16.2 ఓవర్లలోనే ఛేదించి సులభ విజయాన్ని సాధించింది. భువనేశ్వర్ తిరిగి రావడం %=జదీ% బౌలింగ్ దళానికి అదనపు బలాన్ని ఇస్తుంది. పవర్‌ప్లేలో వికెట్లు తీయగల గుణం, అనుభవం, డెత్ ఓవర్లలో క్రమశిక్షణగల బౌలింగ్ చేయగల సామర్థ్యం భువిని విలువైన ఆటగాడిగా నిలబెడతాయి.

# అప్పుడలా.. ఇప్పుడిలా.. RCB దెబ్బకు యూ టర్న్ తీసుకున్న అంబటి రాయుడు





అంబటి రాయుడు మరోసారి తన మాట మార్చి వార్తల్లో నిలిచాడు. మొదట RCBను విమర్శించిన రాయుడు, తాజాగా వారిపై ప్రశంసల వర్షం కురిపించి అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఈ మార్పుపై RCB ఫ్యాన్స్ తీవ్రంగా స్పందిస్తూ, అతన్ని ట్రోల్ చేస్తున్నారు. రాయుడు దీనిపై తనదైన శైలిలో సమాధానమిచ్చినా, అభిమానులు మాత్రం అతని మాటలను నమ్మలేకపోతున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడు మరోసారి తన మాట మార్చి వార్తల్లో నిలిచాడు. క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అనిశ్చిత నిర్ణయాలు తీసుకున్న రాయుడు, రాజకీయ జీవితంలో కూడా అదే విధంగా కొనసాగాడు. ఇప్పుడు కామెంటేటర్, క్రికెట్ విశ్లేషకుడిగా కూడా తన మాటలతో మార్పులు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరిచాడు. RCB 2025 సీజన్ ప్రారంభానికి ముందు రాయుడు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు RCBపై తీవ్ర విమర్శలు చేశారు. ఓ తెలుగు పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో, "ఈ ఏడాది RCB టైటిల్ గెలవద్దని కోరుకుంటున్నాను" అంటూ జోకులు పేల్చాడు. ఈ వ్యాఖ్యలు RCB అభిమానులకు కోపాన్ని తెప్పించాయి. RCB 2025 సీజన్‌లో బెంగళూరు జట్టు శుభారంభం చేయగానే, రాయుడిపై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా అతనిని ట్రోల్ చేస్తూ, 'RCB విజయం రాయుడికి చెంపదెబ్బ" అంటూ కామెంట్లు చేశారు. అయితే, ఈ విమర్శల కారణంగా రాయుడు పూర్తిగా తన మాట మార్చేశారు. తాజాగా క్రిక్‌ఇన్ఫో షోలో, RCB మాజీ ఆటగాడు వరుణ్ ఆరోన్‌తో కలిసి మాట్లాడిన రాయుడు, RCBపై ప్రశంసల వర్షం కురిపించాడు. "ఈ సారి RCB బలంగా ఉంది. టైటిల్ గెలిచే టీమ్‌లా కనిపిస్తోంది" అని అభిప్రాయపడ్డాడు. గతంలో విమర్శించిన రాయుడు ఇప్పుడు RCBపై పొగడ్తల జల్లు కురిపించడం ఆశ్చర్యానికి గురిచేసింది. "ఈ సారి RCBచాలా పటిష్టంగా ఉంది. టైటిల్ గెలిచే టీమ్‌లా కనిపిస్తోంది వరుణ్.. ఇలా ఎందుకు చెబుతున్నానంటే.. అతను RCB డైహార్డ్ ఫ్యాన్!" అని రాయుడు నవ్వుతూ చెప్పాడు. ఇది విన్న వరుణ్ ఆరోన్ నవ్వును ఆపుకోలేకపోయాడు. "ధన్యవాదాలు.. రాయుడు చెప్పిన మాటలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఈ రోజు అతను పూర్తిగా RCB మనిషిలా మారిపోయాడు" అని వరుణ్ అన్నారు. ఈ యూ-టర్న్‌పై రాయుడిని అభిమానులు ఆగ్రహంగా చూస్తున్నారు. కొద్ది రోజుల కిందటే RCB గురించి నెగటివ్‌గా మాట్లాడిన రాయుడు, ఇప్పుడు పొగడ్తలు కురిపించడంతో అభిమానులు అతని మాటల్ని నమ్మలేకపోతున్నారు. రాయుడు దీనిపై స్పందిస్తూ, "నేను ప్రతీసారి RCBసామర్థ్యం గురించి మాట్లాడుతాను. కానీ కొంతమంది నిజాన్ని జీర్ణించుకోలేరు" అంటూ సెటైర్లు వేశారు. పస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. "మాట మార్చడం రాయుడికి అలవాటే", "ఒకసారి విమర్శలు, మరొకసారి పొగడ్తలు.. ఏది నిజం?" అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. RCB ఫ్యాన్స్ నుంచి విపరీతమైన స్పందన రావడంతో రాయుడు మళ్లీ ఏదైనా వివరణ ఇస్తాడా? లేక ఎప్పటిలాగే తన స్టేట్‌మెంట్‌ను మర్చిపోతాడా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఆరోగ్య బీమా.. ఎంత ఉండాలి?




అనిశ్చితమైన జీవన ప్రయాణంలో ఎవరైనా, ఎప్పుడైనా అనారోగ్యానికి గురికావొచ్చు. లేదా గాయపడొచ్చు. ఇటీవల కాలంలో ఆరోగ్య సంరక్షణ అనేది చాలా కుటుంబాలకు పెద్ద సవాలుగా మారింది.ప్రబలుతున్న వ్యాధులు, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ప్రతి ఒక్కరూ తగిన ఆరోగ్య బీమా కవరేజీని పొందడం చాలా అవసరం. దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ఆరోగ్య బీమా అనేది ఒక ఎంపికగా కాకుండా అవసరంగా మారింది. తగినంత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం నేడు ప్రతి ఒక్కరికీ ప్రాథమిక అవసరం. మీ ఆరోగ్య పాలసీకి సరైన కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు కింద పేర్కొన్న అంశాలను గుర్తుంచుకోవాలి.

**బీమా కవరేజ్ ఎంతుండాలి?**

ఆరోగ్య బీమా కవరేజీ మొత్తం వ్యక్తిగత/కుటుంబ పరిస్థితులు, అవసరాలను బట్టి మారుతుంది. 4 నుంచి 5 మంది ఉన్న కుటుంబానికి వైద్య బీమా కవరేజీ మొత్తం సంపాదించే వ్యక్తి వార్షిక ఆదాయంతో సమానంగా ఉండొచ్చు. లేదా రూ.10 లక్షల ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. దీనికన్నా తక్కువ బీమా కవరేజీ ఉంటే భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులుండే అవకాశం ఎక్కువ. అయితే, తక్కువ ఆదాయమున్నవారు సైతం ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ ఖర్చులను బట్టి రూ.5 లక్షల బీమా కవరేజీ గల పాలసీ తీసుకుంటే కొంతలో మేలని బీమా రంగ నిపుణులు భావిస్తున్నారు.

**ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్**

ఎవరైనా వారి కుటుంబానికి వైద్య బీమాను కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలి ఫ్లోటర్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. విడిగా తీసుకునే బీమా పాలసీతో పోలిస్తే దీనిలో ప్రీమియం మొత్తం తగ్గించుకోవచ్చు. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్ కింద బీమా పరిధిలో ఉండే కుటుంబ సభ్యులందరూ ఫ్లోటర్ ప్రాతిపదికన ఒకే బీమా మొత్తాన్ని పంచుకుంటారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే సంవత్సరంలో క్లెయిమ్స్ వచ్చే అవసరం తక్కువ కాబట్టి కుటుంబంలో ఒకరిద్దరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు బీమా అవసరాలు పెరిగినా కూడా ఇబ్బందులు ఉండవు. ఉదాహరణకు నలుగురు సభ్యులున్న కుటుంబం కోసం రూ.10 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటే, దాని ప్రీమియం అదే సభ్యులు విడి విడిగా తీసుకునే పాలసీల ప్రీమియం కంటే తక్కువగా ఉంటుంది.

**వ్యక్తి వయసు-ప్రీమియం**

బీమా కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు బీమా కొనుగోలు చేసే వ్యక్తి వయసును పరిగణనలోకి తీసుకోవాలి. సీనియర్ సిటిజన్స్‌కు వారి వయసు రీత్యా అనారోగ్యాలు వచ్చే అవకాశం ఎక్కువే. నేటి వైద్య ద్రవ్యోల్బణం దృష్ట్యా, మెరుగైన ఆసుపత్రిలో బైపాస్ సర్జరీకి రూ.2-4 లక్షలు వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఆసుపత్రులలో చిన్న స్థాయి శస్త్రచికిత్సలకు కూడా రూ.1-2 లక్షల వరకు ఖర్చవుతుంది. అందువల్ల సీనియర్ సిటిజన్స్ ఉన్నప్పుడు తగినంత బీమా హామీ గల పాలసీని తీసుకోవడం అవసరం. కానీ, బీమా మొత్తంతో పాటు ప్రీమియం కూడా పెరుగుతుంది. బీమా కంపెనీలు సాధారణంగా సీనియర్ సిటిజన్స్‌కు ఎక్కువ ప్రీమియం వసూలు చేస్తాయి. రిస్క్ తక్కువగల 35 ఏళ్ల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే వార్షిక ప్రీమియం సుమారుగా రూ.7,000-10,000 వరకు అవుతుంది. అదే 60 ఏళ్ల వయసు గల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే ప్రీమియం సుమారుగా రూ.22,000-25,000 వరకు ఉంటుంది.

**వైద్య చరిత్ర, ఆసుపత్రి రకం**

పాలసీ మొత్తాన్ని ఎంచుకునేటప్పుడు మీ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కూడా పరిగణించాలి. పాలసీ తీసుకునేవారు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులతో బాధపడుతుంటే తప్పనిసరిగా అధిక బీమా మొత్తాన్ని ఎంచుకోవాలి. వీరు మిగతా వారితో పోలిస్తే తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువ. పాలసీ కవరేజీ మొత్తాన్ని ఎంచుకోవడానికి ముందు ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య చరిత్రను తనిఖీ చేయాలి. ఇప్పటికే ఉన్న వ్యాధులతో ఉన్న వ్యక్తి తరచూ క్లెయిమ్స్ చేసే అవకాశం ఎక్కువ. కాబట్టి, ఆ వ్యక్తి మెడికల్ హిస్టరీలో అనారోగ్యాలు ఉన్నట్లయితే సాధ్యమైనంత ఎక్కువ కవరేజీ తీసుకోవడం మంచిది. కొన్ని ముందస్తు వ్యాధుల విషయంలో మినహాయింపులు ఉంటాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పాలసీ కవరేజీ మొత్తాన్ని నిర్ణయించే సమయంలో అనారోగ్యం కలిగినప్పుడు చికిత్స పొందాలనుకుంటున్న ఆసుపత్రి రకాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. చిన్న, మధ్యతరహా ఆసుపత్రులలో కంటే పేరుగల పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు చాలా ఎక్కువ. కాబట్టి ప్రఖ్యాత ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులను ఇష్టపడే వ్యక్తులు ఎక్కువ బీమా మొత్తాన్ని తీసుకోవాలి. కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీ ఆదాయం, ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేయగల సామర్థ్యాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఆదాయం పరిమితంగా ఉండి, అధిక ప్రీమియంలను చెల్లించలేకపోతే.. మీరు తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవడమే మేలు. ఇంకా మీరు పనిచేసే సంస్థలో గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే, అదనంగా కొనుగోలు చేసే బీమా పాలసీ మొత్తాన్ని తగ్గించుకోవచ్చు లేదా టాప్ అప్ ఎంచుకోవచ్చు.

**జీవనశైలి, నివసించే ప్రదేశం**

బీమా మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీరు అనుసరించే జీవనశైలిని కూడా పరిగణించాలి. మీరు వేగవంతమైన ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్నట్లయితే.. ఊబకాయం, రక్తపోటు, మధుమేహం మొదలైన వ్యాధులు త్వరగా వచ్చే అవకాశం ఎక్కువ. ఇలాంటి సందర్భంలో అధిక బీమా మొత్తాన్ని ఎంచుకోవడమే మేలు. అంతేకాకుండా, మీరు నివసించే ప్రదేశాన్ని బట్టి వైద్య ఖర్చులుంటాయి. ఉదాహరణకు మెట్రోపాలిటన్ నగరంలో నివసిస్తున్న వారికి కాలుష్యం వల్ల వ్యాధులు ఎక్కువ. దీంతో పాటు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు కూడా ఇక్కడ అధికంగా ఉంటాయి. కాబట్టి, బీమా పాలసీ మొత్తాన్ని పెంచుకోవడమే మేలు.ఆరోగ్య బీమా పాలసీ పునరుద్ధరణ సమయంలో అదనపు ప్రీమియాన్ని చెల్లించి బీమా మొత్తాన్ని పెంచుకోవచ్చు. క్యుములేటివ్ బోనస్ ద్వారా కూడా మీ పాలసీకి సంబంధించిన బీమా మొత్తం పెరుగుతుంది. ఈ బోనస్ మీకు ప్రతి క్లెయిం రహిత సంవత్సరం తర్వాత మంజూరవుతుంది. ఇది ప్రీమియం పెరగకుండానే బీమా మొత్తం పెంచుకునే మార్గం. చివరిగా: ఆరోగ్య బీమా మొత్తాన్ని ఎంచుకునే ముందు మీ అవసరాలు, ఆరోగ్య చరిత్రను అంచనా వేయడం చాలా ముఖ్యం.

# బిజినెస్

## గూగుల్, యాపిల్‌కు పోటీగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ స్టోర్




మొబైల్ గేమ్స్ విషయంలో గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్‌దే హవా. ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా ఈ గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటే ఈ రెండు స్టోర్లే దిక్కు.అతిపెద్ద గేమింగ్ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్.. మొబైల్ గేమింగ్ మార్కెట్‌లో మాత్రం వెనుకంజే. ఇప్పుడీ కంపెనీ సొంత మొబైల్ గేమింగ్ స్టోర్‌ను ప్రారంభించబోతోంది. ఎక్స్‌బాక్స్ మొబైల్ గేమింగ్ స్టోర్ ద్వారా గూగుల్, యాపిల్‌కు గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.బ్లూమ్‌బెర్గ్ టెక్నాలజీ సమ్మిట్‌లో మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎక్స్‌బాక్స్ ప్రెసిడెంట్ సారా బాండ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని పంచుకున్నారు. మైక్రోసాఫ్ట్‌కే చెందిన క్యాండీ క్రష్, మైన్ క్రాఫ్ట్ వంటి గేమింగ్ యాప్స్‌తో తొలుత వెబ్ ఆధారిత గేమింగ్ స్టోర్‌ను లాంచ్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది జులైలో ఈ యాప్ స్టోర్ అందుబాటులోకి రానుందని చెప్పారు. తరవాత ఇతర పబ్లిషర్లకు చెందిన గేమ్స్‌ను కూడా వేదిక పైకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.ఏ డివైజ్ అయినా, ఏ దేశానికి చెందినవారైనా సులువుగా డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ స్టోర్‌ను తీసుకొస్తున్నామని బాండ్ చెప్పారు. ప్రస్తుతం గూగుల్, యాపిల్ కంపెనీలు యాప్ డెవలపర్ల నుంచి 30 శాతం వరకు ఫీజు వసూలు చేస్తున్నాయి. దీంతో గేమ్ డెవలపర్లు పెదవి విరుస్తున్నారు. దీన్ని తనకు అవకాశంగా మలుచుకోవాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఇందులోభాగంగానే యాప్ స్టోర్‌ను లాంచ్ చేయబోతోంది. గూగుల్, యాపిల్‌ను కాదని గేమర్లను ఆకట్టుకోవడానికి మైక్రోసాఫ్ట్ ఏవిధమైన వ్యూహాలను అనుసరిస్తుందో చూడాలి మరి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..



బెండకాయలు.. వీటినే ఇంగ్లీష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

హార్ట్ ఎటాక్ రాదు.. బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

అధిక బరువు తగ్గుతారు.. బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

కంటి చూపు మెరుగు పడుతుంది.. బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## తరచూ ఒళ్లు నొప్పులుగా ఉంటుందా..

### అయితే ఇవే కారణాలు కావచ్చు..!

మనకు తరచూ పలు అనారోగ్య సమస్యలు వస్తూనే ఉంటాయి. వాటిల్లో బాడీ పెయిన్స్ కూడా ఒకటి. ఒళు నొప్పులు అనేవి సహజంగానే మనకు తరచూ వస్తూనే ఉంటాయి. కాస్త ఎక్కువగా పనిచేసినా లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకు ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. అయితే ఇవి రోజూ సరిగ్గా నిద్రిస్తే ఉండవు. ఇందుకు ఎలాంటి పెయిన్ కిల్లర్స్‌ను వాడాల్సిన పనిలేదు. కానీ కొందరికి మాత్రం ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇలా ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఏ పనిచేయలేకపోతుంటారు. బయటకు వెళ్లలేకపోతుంటారు. ఇలా ఒళ్లు నొప్పులు ఎప్పుడూ ఉండడం వెనుక పలు బలమైన కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

నిద్రలేమి.. మనం రోజుకు 6 నుంచి 8 గంటలపాటు నిద్రించాలి. ఈ విషయాన్ని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడే శరీరం శక్తి వనరులను పునరుత్పత్తి చేసుకుంటుంది. నిద్ర మనల్ని రీఫ్రెష్ చేస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీం శక్తి వనరులను భర్తీ చేసుకోకపోవడంతో ఒళ్లు నొప్పులు వస్తాయి. కనుక ఒళ్లు నొప్పులకు దీన్ని ప్రధాన కారణంగా చెప్పవచ్చు. శరరీంలో నీరు తగ్గిపోవడం వల్ల నొప్పులకు దారి తీస్తుంది. శరీరానికి అవసరం అయిన నీటిని తాగకపోవడం, దానికి తోడు శరీరం లోంచి నీరు బయటకు పోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడతారు. దీని వల్ల అలసట, ఒళ్లంతా నొప్పులు వస్తాయి. ఒళ్లు నొప్పులు వచ్చేందుకు దీన్ని కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.కీళ్ల నొప్పులు.. రక్తంలో ఐరన్ చాలా ముఖ్యమైన మూలకం అని చెప్పవచ్చు. ఇది తక్కువ మొత్తంలో ఉండడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ సరిగ్గా లభించవు. ఫలితంగా అలసటతోపాటు బాడీ పెయిన్స్ కూడా వస్తాయి. ఆర్థరైటిస్ లేదా కీళ్ల వాపుల సమస్యలు ఉన్నవారికి కూడా తరచూ ఒళ్లు నొప్పులు వస్తుంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తగ్గించుకుంటే బాడీ పెయిన్స్‌ను తగ్గించుకోవచ్చని అంటున్నారు. చలి, వానా కాలాల్లో జలుబు, ఫ్లూ సమస్యలు సర్వ సాధారణంగా అందరికీ వస్తూనే ఉంటాయి. అయితే ఈ వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా విపరీతంగా ఒళ్లు నొప్పులు ఉంటాయి. కనుక ఒళ్లు నొప్పులకు వీటిని కూడా కారణాలుగా చెబుతున్నారు.ఒత్తిడి.. ఒత్తిడి మనల్ని శారీరకంగానే కాక మానసికంగా కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి ఎక్కువైతే శరరీం బాగా అలసిపోతుంది. దీంతో శరీరం మరింత బలహీనంగా మారుతుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో మీ శరీరం ఎన్నో రోగాలకు నిలయంగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ శరీర నొప్పులుకు కారణం అవుతాయని అంటున్నారు. ఇలా మీకు ఒళ్లు నొప్పులు తరచూ వస్తున్నాయంటే ఇవన్నీ కారణాలుగా చెప్పవచ్చు.

# 'హరి హర వీరమల్లు' నుంచి బాబీ డియోల్ ఫస్ట్ లుక్ రిలీజ్



నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా రెండు పార్ట్‌లుగా రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. మరోవైపు ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను వదిలిన చిత్రబృందం తాజాగా విలన్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. బాబీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# బాలయ్యకు అల్లు అర్జున్ శుభాకాంక్షలు



తెలుగు నటుడు నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. సినీ రంగంలో ఆయన చేసిన కృషికి గాను బాలయ్యను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుతో సత్కరించింది. ఇక బాలయ్యకు పద్మా రావడంతో సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు విషెస్ తెలుపుతున్నారు. తాజాగా పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్‌ని అందుకున్న అల్లు అర్జున్ కూడా బాలయ్యకి శుభాకాంక్షలు తెలిపాడు. ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన నందమూరి బాలకృష్ణ గారికి హృదయపూర్వక అభినందనలు. తెలుగు సినిమా రంగానికి అందించిన కృషికి ఈ గుర్తింపుకు మీరు అర్హులు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. బాలయ్యతో పాటు పద్మభూషణ్ వరించిన నటుడు అజిత్ కుమార్‌తో పాటు శోభన, శేఖర్ కపూర్, అనంత్ నాగ్‌లకు అల్లు అర్జున్ శుభాకాంక్షలు తెలిపాడు.

# ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ అప్‌డేట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.

# మోనోక్రోమ్ ఫోటోల్లో మరింత అందంగా హైబ్రిడ్ పిల్ల



ఇదిలా ఉంటే తాజాగా సాయి పల్లవి బ్లాక్ అండ్ ఫోటోలను షేర్ చేసి ఆడియన్స్ ను ఫిదా చేసింది.కొంతమంది నవ్వితే ఎంతో అందంగా కనిపిస్తారు. ఆ నవ్వుతో వచ్చే వెలుగు వారిని మరింత మెరిపిస్తుంది. లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి నవ్వు కూడా అలాంటిదే. సాయి పల్లవి హీరోయిన్ మెటీరియల్ కాకపోయినా ఆమెకి, ఆమె నవ్వుకి, తన సింప్లిసిటీకి చాలా మందే అభిమానులు ఉన్నారు. సాయి పల్లవి ఏదైనా ఒక పాత్ర ఒప్పుకుంది అంటే ఆ పాత్రకు తాను 100కి 200% న్యాయం చేకూరుస్తుంది. ఆ పాత్రలో ఇన్వాల్వ్ అయిపోయి ఆ క్యారెక్టర్ లోకి వెళ్లిపోతుంది. ఆమె నటించిన సినిమాలు ఫ్లాపయ్యాయి కానీ నటిగా సాయి పల్లవి మాత్రం ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. అందుకే ఆమెకు అంత క్రేజ్.ఇదిలా ఉంటే తాజాగా సాయి పల్లవి బ్లాక్ అండ్ ఫోటోలను షేర్ చేసి ఆడియన్స్ ను ఫిదా చేసింది. రీసెంట్ గా నాగ చైతన్యతో కలిసి తండేల్ సినిమాలో నటించి భారీ సక్సెస్ ను అందుకున్న సాయి పల్లవి ఎలాంటి మేకప్ లేకుండా తన నేచురల్ అందాలను బంధించిన మోనోక్రోమ్ ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోల్లో సాయి పల్లవి వైట్ టీ షర్ట్ వేసుకుని లూజ్ హెయిర్ తో ఎంతో అందంగా కనిపించింది. ఆ ఫోటోలకు బ్లాక్ అండ్ వైట్ కలర్స్ లో ఏదో ఉందని, అవి మనలోని నిజమైన రంగులను చూపుతాయని సాయి పల్లవి రాసుకొచ్చింది. సాయి పల్లవి షేర్ చేసిన ఈ ఫోటోలకు ఆమె ఫ్యాన్స్ లైకుల వర్షం కురిపిస్తూ వాటిని షేర్ చేసే పనిలో బిజీగా ఉన్నారు. ప్పటివరకు సౌత్ లో తన సత్తాను చాటిన ఈ హైబ్రిడ్ పిల్ల ఇప్పుడు నార్త్ లో తన రేంజ్ ను చాటడానికి రెడీ అవుతుంది. ఆల్రెడీ సాయి పల్లవి నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రామాయణ్ సినిమాలో రణ్‌బీర్ కపూర్ సరసన నటిస్తుంది. ఈ సినిమాలో సాయి పల్లవి సీత పాత్రలో కనిపించనుంది. మామూలు కథలకే ప్రాణం పోసే సాయి పల్లవి ఇక సీత పాత్రలో ఎలాంటి నటనను కనబరుస్తుందో చూడ్డానికి ఆమె ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'లుసిఫర్' సీక్వెల్.. మోహన్ లాల్

# 'ఎల్ 2 ఎంపురాన్' టీజర్ రిలీజ్




మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. స్టీఫెన్ నెడుంపల్లి(మోహన్ లాల్)గా ఉండి ఒక సాధారణ జీవితం గడుపుతున్న ఇతడు అసలు ఖురేషీ అబ్రాహం అనే అండల్ వరల్డ్ డాన్‌గా ఎలా ఎదిగాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. మురళి గోపి ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. ఇందులో మోహన్ లాల్ మరింత స్టైలిష్?గా కనిపించమోతున్నాడు. ఇదిలా ఉంటే.. పృథ్వీరాజ్‌కు దర్శకుడిగా ఇది మూడో సినిమా. మూడు సినిమాల్లో మోహన్‌లాల్ ప్రధాన హీరోగా ఉండటం విశేషం. ఇక ఈ సీక్వెల్ సినిమాను డబ్బును మంచి నీళ్ళలా ఖర్చు పెట్టే లైకా సంస్థ టేకోవర్ చేసుకుంది. తెలుగుతో పాటు, తమిళం, మలయాళం భాషల్లో ఈ సినిమా విడుదల కానున్నట్లు సమాచారం.

# ఒక టైటిల్.. ఇద్దరి హీరోల గొడవ..!




సినిమాకు యాప్ట్ టైటిల్ అనేది చాలా ముఖ్యం. థియేటర్ కు ప్రేక్షకులను రప్పించేందుకు ఈ టైటిల్ కూడా ఒక కారణం అవుతుంది. అంతేకాదు కొన్ని సినిమాలకు టైటిల్ సరిగా లేకపోవడం వల్ల కూడా ఫలితాలు తారుమారైన పరిస్థితులు ఉన్నాయి. ఐతే ఒక సినిమాకు ఒక టైటిల్ ఫిక్స్ చేస్తే మళ్లీ ఆ టైటిల్ జోలికి వేరే వాళ్లు వెళ్లరు. ఇలా టాలీవుడ్ లో చాలామంది హీరోలు తమ కోసం రిజిస్టర్ చేసుకున్న టైటిల్స్ కూడా వదిలేయాల్సి వచ్చింది. ఐతే కోలీవుడ్ లో ఇద్దరి హీరోల సినిమాలకు ఒకే టైటిల్ పెట్టి షాక్ ఇచ్చారు. అదేంటి అదెలా పెడతారని అనుకోవచ్చు. తమిళ్ లో శివ కార్తికేయన్ సుధ కొంగర క్రేజీ కాంబినేషన్ లో ఒక సినిమా వస్తుంది. ఆ సినిమాకు పరాశక్తి అనే టైటిల్ లాక్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ టైటిల్ ఇంకా టీజర్ కూడా కొద్దిసేపటి క్రితం రిలీజ్ చేశారు. ఇక మరోపక్క విజయ్ ఆంటోని నటిస్తున్న 25వ సినిమాకు తెలుగు టైటిల్ గా పరాశక్తి అని ఫిక్స్ చేశారు. ఐతే ఆ సినిమాకు తమిళ్ లో శక్తి తిరుమగన్ అని పెట్టగా తెలుగుతో పాటు మిగతా భాషల్లో ఆ సినిమాకు పరాశక్తి అని టైటిల్ పెట్టారు. సో పరాశక్తి టైటిల్ తో అటు శివ కార్తికేయన్ ఒక సినిమా.. విజయ్ ఆంటోని ఒక సినిమా చేస్తున్నారు. ఈ రెండిటిలో విజయ్ ఆంటోని సినిమానే ముందు రిలీజ్ లాక్ చేసుకున్నారు. ఇదిలా ఉంటే పరాశక్తి టైటిల్ 1952 లో వచ్చిన తమిళ క్లాసిక్ సినిమాకు పెట్టారు. ఈ క్రమంలో చెన్నైలోని శివాజీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఈ టైటిల్ వేరే వాళ్లు ఎవరు వాడుకోవద్దని అభ్యంతరం తెలుపుతున్నారు. మరి ఈ టైటిల్ ఇష్యూపై రెండు సినిమాల దర్శక నిర్మాతలు ఎలా స్పందిస్తరన్నది చూడాలి. రెండు సినిమాలకు ఈ టైటిల్ పెడుతున్నారనే కమ్యునికేషన్ లేదా తెలిసినా ఎవరు తగ్గట్లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఐతే విజయ్ ఆంటోని తమిళ్ లో ఒక టైటిల్ తెలుగులో మరో టైటిల్ పెట్టగా శివ కార్తికేయన్ మాత్రం తన సినిమాకు అన్ని భాషల్లో పరాశక్తి టైటిల్ ఫిక్స్ చేసుకున్నాడు. మరి ఈ టైటిల్ ఫైట్ ఎలా సాల్ అవుతుందో చూడాలి.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.